


www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 19 | జూలై | 2025 పేజీలు : 8



# నేటి నుంచి సిపిఐ జిల్లా మహాసభలు







**-మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ**
**-600 మంది ప్రతినిధులు - 28 తీర్మానాలు**
**-హాజరుకానున్న కూనంనేని, పువ్వాడ, నెల్లికంటి**




**ప్రజాపక్షం/ మధిర :** చైతన్యానికి ప్రతీకగా చెప్పుకునే మధిర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా 23వ మహాసభలకు అతిథ్యం ఇవ్వనుంది. ఈనెల 19, 20 తేదీల్లో అమరజీవి పోటు ప్రసాద్ నగర్ (రెడ్డి గార్డెన్స్)లో జరగనున్నాయి. మధిర ప్రాంతం ఎన్నెన్నో ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా పని చేసింది. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మధిర ప్రాంతం కీలక భూమిక పోషించింది. తుపాకీ గుండ్లను సైతం ఎదరొడ్డి పోరాడిన నల్లమల గిరిప్రసాద్ కమ్యూనిస్టు ఉద్యమ ఖ్యాతిని, పోరాటతత్వాన్ని దేశం నలుదిశలా చాటారు. శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, సిపిఐ జిల్లా, రాష్ట్ర కార్యదర్శిగా, పార్టీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించారు. మధిర ప్రాంతానికి చెందిన సర్దార్ జమలాపురం కేశవరావు, సిపిఐ నాయకులు తామపత్ర గ్రహీత వాసిరెడ్డి వెంకటపతి, రావెళ్ల జానకిరామయ్య, తమ్మారపు గోవింద్, ఊట్ల సాంబయ్య తదితరులు మధిర ప్రాంత ఖ్యాతిని

మిగతా 2లో..

## పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో మంత్రి పొంగులేటి**





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగా మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు ఘనంగా నిర్వహించారు. పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి

మిగతా 2లో..

## ఫోన్లు ట్యాప్ చేస్తున్న రేవంత్

**-టన్నుల కొద్ది కేసులు పెట్టారు..**
**గుండుపిన్నంతా ఆధారాలు సేకరించారా**
**-లోకేష్‌ను కలవలేదు కలిస్తే తప్పేంటి...?**
**-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



**ప్రజాపక్షం/ఖమ్మం :** సిఎం సీటుకు ఎవరు ఎసరు పెడతారనే భయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్‌లోని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యాలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయించడం నిజం కాదా అని ప్రశ్నించారు. చేయడం లేదంటే లై డిటెక్టర్ పరీక్షకు సిద్దమా అని ప్రశ్నించారు. తెలంగాణలో నికృష్ట పాలన సాగుతుందని డైవర్షన్ పాలెటిక్స్ చేస్తూ ప్రజలను రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. ఒక రోజు ఫోన్ ట్యాపింగ్ మరో రోజు ఫార్ములా ఈకేస్, మరో రోజు డ్రగ్స్, తర్వాత కాళేశ్వరం లేదంటే

మిగతా 2లో..

## మహిళల ఆర్థిక స్వాలంభనకు ప్రభుత్వం చేయూత

**-అన్ని పథకాలు మహిళల పేరునే**
**-సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు**
**-ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో మంత్రి తుమ్మల**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వారి స్వాలంభనకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శుక్రవారం వెలుగుమట్ల అర్బన్ పార్కులో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని ఏ పథకమైనా మహాలక్ష్మి ల చేతిలోనేనని మంత్రి తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొదటి ఏడాది రూ. 21వేల

మిగతా 2లో..

# నేటి నుంచి సిపిఐ జిల్లా మహాసభలు




(మొదటిపేజీ తరువాయి)




ఇనుమడింపజేశారు. వ్యవసాయాక, విద్య, రాజకీయ విషయాలలో ఉమ్మడి రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలిచిన మధిర 13 సంవత్సరాల తర్వాత సిపిఐ జిల్లా మహాసభలకు వేదిక కానుంది. 2012 జనవరి తొమ్మిది నుంచి 11 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభలు మధిరలో జరిగాయి. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ మహాసభలు జరగనున్నాయి. 20 మండలాలు, ఖమ్మం నగరంతో పాటు వైరా, మధిర, సత్తుపల్లి పట్టణ పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు మహాసభకు హాజరుకానున్నారు.

### ఏర్పాట్లు పూర్తి ...

మహాసభల ఏర్పాట్లను ఆహ్వాన సంఘం పూర్తి చేసింది. మధిర పట్టణాన్ని పార్టీ జెండాలు, తోరణాలతో ముస్తాబు చేశారు. మహాసభల జయప్రదం కోరుతూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మహాసభల ప్రాంగణానికి పోటు ప్రసాద్ నగర్‌గా నామకరణం చేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసి అమరులైన వారిని స్మరిస్తూ స్మారక ద్వారాలను ఏర్పాటు చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ కర్నాటి రాంమోహన్‌రావు, కార్యదర్శిగా బెజవాడ రవి, కోశాధికారి ఊట్ల కొండలరావు, ఎంఏ రహీం తదితరులు వ్యవహరిస్తున్నారు.

### 28 తీర్మానాలు...

సమకాలీన పరిస్థితులు రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలకు సంబంధించి మహాసభలలో 28 తీర్మానాలు ప్రవేశపెట్టనున్నట్లు మహాసభ నిర్వాహక వర్గం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, దేశ ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమం తదితర విషయాలకు సంబంధించి తీర్మానాలను




ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలు జాప్యం, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై తీర్మానాల ఆమోదం అనంతరం కార్యాచరణ రూపొందించనున్నారు.

### మహాసభలలో ఉద్యమ కార్యాచరణ...

600 మంది ప్రతినిధులతో రెండు రోజుల పాటు జరగనున్న మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు. రానున్న మూడేళ్ల కాలానికి పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ విస్తరణ, స్థానిక ఎన్నికలు, ప్రజా ఆందోళనలు తదితర విషయాలపై చర్చించి మహాసభలో భవిష్యత్తు కార్యక్రమ ఎజెండాకు రూపకల్పన చేయనున్నారు.

### హాజరుకానున్న కూనంనేని, పువ్వాడ...

సిపిఐ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారు. సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు అతిథులుగా హాజరుకానున్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పువ్వాడ నాగేశ్వరరావు ఉదయం 9.30 గంటలకు ఆవిష్కరించనుండగా అమర జ్యోతిని రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా వెలిగించనున్నారు. మహాసభ అమరులకు నివాళులర్పించిన అనంతరం రాజకీయ రిపోర్టును కూనంనేని, కార్యక్రమాల నివేదికను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్ట నున్నారు.

# ఫోన్లు ట్యాప్ చేస్తున్న రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

కేసిఆర్ అంటూ 20 నెలలుగా తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తనపై టన్నుల కొద్ది కేసులు పెట్టించారని గుండుపిన్నంతా ఆధారం కూడా దొరక లేదని కెటిఆర్ తెలిపారు. తప్పు చేస్తే ఆధారం దొరుకుతుందని తాను ఏ తప్పు చేయలేదని స్పష్టం చేశారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్ష పెట్టమని అడిగిన మొట్టమొదటి రాజకీయ నాయకున్ని తానే అన్నారు. ఓటుకు నోటు కేసులో చర్చించడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి రచ్చ చేయడం తప్ప చర్చ చేయడం తెలియదన్నారు. అర్థరాత్రి తాను లోకేష్‌ను కలిసినట్లు సిఎం తప్పుడు మాటలు ప్రచారం చేస్తున్నాడని తాను ఏది చేసినా బాజాప్తాగా చేస్తానన్నారు. అయినా లోకేష్‌ను కలిస్తే తప్పేమిటని నీలాగా లోకేష్ సంచులు మోసేవాడు కాదన్నారు. యువకుడైనా లోకేష్‌కు తనకు సత్సంబంధాలు ఉన్నాయని పక్క రాష్ట్ర మంత్రి అని, అయినా నీ పెద్ద బాసు చంద్రబాబు కొడుకే కదా ఎవరో దావుద్ ఇబ్రహీంను కలిసినట్లు ఆ ఉలికి పాటు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. బనకచర్ల చర్చ గురించి వెళ్లనని వెంటనే మాట మార్చి రేవంత్ రెడ్డి ఢిల్లీ ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్, మాజీ ఎంఎల్‌ఎలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, మాజీ జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, ఆర్‌జెసి కృష్ణ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి :

జిల్లా అభివృద్ధి కేసిఆర్‌తోనే జరిగిందని ఇప్పుడు ముగ్గురు మంత్రులున్నా ఉపయోగం లేదని కెటిఆర్ తెలిపారు. మమత ఆసుపత్రి ఆవరణలో జరిగిన బిఆర్‌ఎస్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, సంక్షేమం కేవలం బిఆర్‌ఎస్ హయాంలోనే జరిగిందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ సత్తా చాటాలని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం





(మొదటిపేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పివో రాహుల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వాలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పినపాక నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కల్పిస్తున్న పథకాల గురించి ప్రగతి నివేదికను తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. వడ్డీ లేని రుణాలతో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన భీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ సన్న బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వం 3075 కోట్ల పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో పినపాక నియోజకవర్గానికి 4,500ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పినపాక నియోజకవర్గానికి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. గత ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించి అసెంబ్లీ గేటును తాకనివ్వనని సవాల్ విసిరి ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వలేదని అన్నారు. అదే విధంగా రాబోయే ఎన్నికలలో కూడా తిరిగి సవాల్ చేస్తున్నానని ఉమ్మడి ఖమ్మం జిల్లాలనే కాదు రాష్ట్రంలో కూడా బిఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవరని ఆయన మరొక సారి సవాల్ విసిరారు. తండ్రి కొడుకులు ఇద్దరు అక్రమంగా సంపాదించిన డబ్బుతో విదేశాలు వెళ్లి వ్యాపారాలు చేసుకోవాలని విమర్శించారు. పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...పినపాక నియోజకవర్గంలో 4700 స్వయం సహాయక సంఘాలలో 46వేల46 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా 19 కోట్ల 18లక్షల చెక్కులు అందిస్తున్నామన్నారు. అదే విధంగా వడ్డీల రుణాలు కింద మూడు కోట్ల 26లక్షల రూపాయలను, పినపాక నియోజకవర్గంలో రెండు ప్రభుత్వ ఐటిఐల అడ్వాన్స్ సెంటర్ల కోసం పది కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం ద్వారా కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మీ, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన్, మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి, నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్‌గాంధీ, తహసీల్దార్లు కేఆర్‌కెవి ప్రసాద్, నరేష్, ఐకేపీ ఏపీఎం నాగార్జున, బూర్గంపాడు మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, పినపాక మండల అభివృద్ధి అధికారి సునీల్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శంకర్, పంచాయితీ అధికారులు బాలయ్య, ముత్యాలరావు, మాజీ ఉపసర్పంచులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు భజన సతీష్‌కుమార్, ప్రసాద్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంభనకు ప్రభుత్వం చేయూత

(మొదటిపేజీ తరువాయి)



కోట్లు అందించామని, రెండవ ఏడాది రూ. 6వేల కోట్లు ఇప్పటి వరకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, మరికొన్ని చోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో రెండు లక్షల మంది మహిళలు ఉంటే స్వయం సహాయక సంఘాల్లో 40వేల మంది మాత్రమే సభ్యులు ఉన్నారని సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు కావాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రూ. 22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి మొదటి విడతలో ఇండ్లు అందిస్తున్నామని నియోజక వర్గానికి 3,500 ఇండ్లు వచ్చినట్లు తెలిపారు. గుడిసెల్లో ఉన్న వారికి తొలి ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు. ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం జిల్లాకు ఒక మంచి ఆస్తి అన్నారు. పార్కుకు వస్తే బాధలు మరిచిపోయి ఆహ్లాదకరంగా గడిపేలా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఖిల్లా రోప్‌వే పనులు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సాహకారం అందిస్తుందన్నారు. ఆర్టిసి అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, యూనిఫాంలు అందించడం జరుగుతుందన్నారు. కోట్ల రూపాయల రుణాలు అందించి అంచలంచెలుగా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టామన్నారు. రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు రూ. 1.18 కోట్లు, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 2958 సంఘాల్లో 29580 మంది సభ్యులకు రూ. 2.81 కోట్లు, రూ. 3.99 కోట్లు వడ్డీ లేని రుణాలు, రూ. 11.76 లక్షలు లోన్ బీమా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, జెడ్పి సిఈవో దీక్షారైనా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, స్థానిక కార్పోరేటర్ రావూరి కరుణ, డిఆర్‌డివో సన్యాసయ్య, సివిల్ సప్లయ్ డిఎం శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటిని సరిదిద్దుకోలేని సన్యాసులు...

బిఆర్‌ఎస్ పరిస్థితి గందరగోళంగా మారిందని ఇంటిని సరి చేసుకోలేని సన్యాసులు దేశ రాజకీయాలు సరి చేస్తారా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. వెలుగుమట్ల అటవీ పార్కులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రజలు బుద్ది చెప్పినా ఇంకా మార్పు రాలేదని ప్రజలు పీకేసినోళ్లు అధికారం కోల్పోయి ఇంకా మేము ఏదో చేస్తామంటే నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరన్నారు. రోళ్లపాడులో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టుకు ఎందుకు రీ డిజైన్ చేశారని తుమ్మల ప్రశ్నించారు. ప్రాజెక్టుల మీద బొక్కిన ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారన్నారు. పెద్దాయన కేసిఆర్‌ను ఇబ్బంది పెట్టేలా కెటిఆర్ రాజకీయం చేస్తున్నారని పిచ్చి మాటలు, రోత కూతలు, రోత మాటలు మాట్లాడి రాజకీయాలను దిగజార్చవద్దన్నారు. గత విద్వాంసాన్ని సరి చేసేందుకు 20 నెలలు పట్టిందని ముఖ్యమంత్రిపై విమర్శ చేసే ముందు ఇంగిత జ్ఞానం ఉండాలన్నారు. రైతుల శవాలపై పేలాలు ఏరుకునే బిఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సీతారామను బిఆర్‌ఎస్ పడావ్ పెడితే తాము సాగునీటిని అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

# మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ

**-మధిరలో రెండు రోజుల పాటు సిపిఐ జిల్లా మహాసభలు**
**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా మహాసభలు ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. శుక్రవారం జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు, పూర్తి కాలపు కార్యకర్తల సంయుక్త సమావేశం రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సురేష్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, మండల మహాసభలను పూర్తి చేసుకుని మధిరలో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది ప్రతినిధులు హాజరయ్యే మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు హాజరుకానున్నట్లు సురేష్ తెలిపారు. కేంద్రంలోని బిజెపి రైతులు, వ్యవసాయ, కార్మికులకు సంబంధించి వివక్ష పూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. ప్రశ్నించే హక్కును, జీవించే హక్కును హరించే క్రమంలోనే నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందన్నారు. దేశ ప్రజల కంటే మత ప్రయోజనాలే మోడీ సర్కార్‌కు ప్రధానంగా మారాయని సురేష్ ఆరోపించారు. మతతత్వ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు మహాసభలో కార్యచరణ రూపొందిస్తామని సురేష్ తెలిపారు. మావోయిస్టుల సాయుధ పోరాటాన్ని సాకుగా చూపి అమాయక ఆదివాసీలను కాల్చి చంపడాన్ని సిపిఐ వ్యతిరేకిస్తుందని అదే సమయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అహంకార పూరిత ప్రకటనలను సైతం ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం లేదని సురేష్ తెలిపారు. ఆరు గ్యారెంటీలను తక్షణం అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు.రైతాంగ, కార్మిక, మహిళ, యువత, విద్యార్థి సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని తదనుగుణంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని సురేష్ తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం కార్యదర్శి కెవి చంద్రశేఖర్ రావు తెలిపారు. ఖమ్మం నగరంలోని దానవాయి గూడెంలో గల మహత్మగాంధీ జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చిన్నారులను లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించడం, పిల్లల అక్రమ రవాణా వంటి విషయాల గురించి వివరించారు. విద్యార్థులు ఫోన్లకు ఆకర్షితులు కాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకుని రావాలన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల్య వివాహాల వల్ల జరిగే అనార్థాల గురించి వివరించారు. ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ పిల్లలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం

**ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో 1,4,12 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ భూమి పూజ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఇళ్లు నిర్మించుకుంటున్న దంపతులకు సాంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించాలని సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని దాదాపుగా 500 ఇళ్లు మంజూరు చేసి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకొని అర్హులైన ప్రతిఒక్కరికి ఇళ్లు కట్టించి రూ.5లక్షలు ఆర్థికసహాయాన్ని అందిచండంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఆశీర్వదించాలని మీ అందరిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పాలేటి నర్సింహారావు, కొప్పురావూరి శబరినాథ్, గుడిపూడి సురేష్, కట్ల నాగరాజు, కంభంపాటి సత్యనారాయణ, దురిశెట్టి నర్సింహారావు, ముత్యాల కోటి, కురిశెట్టి వెంకటేశ్వర్లు, ఖమ్మం మీరా, రేచర్ల నాగేశ్వరరావు, మోరు శ్రీకాంత్, అధికారులు, మున్సిపాలిటీ కమీషనర్ చింతా వేణు, హౌసింగ్ డిఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలపై విచారించాలి

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామానికి చెందిన నిరుపేద ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో తీవ్రమైన అవినీతి జరిగిందని, అర్హుల కంటే అనర్హులకే ఇళ్లు కేటాయించారని తెలిపారు. గ్రామంలో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో గ్రామ సభ పెట్టకుండా విచారణ జరిపించకుండా అధికారులు, ఇందిరమ్మ కమిటీ నాయకులు వారి సొంత నిర్ణయాలు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. ఇళ్లు వస్తాయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే అనర్హులకు ఇళ్లు ఇచ్చి మమ్మల్ని హేళన చేయటం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో మంజూరైన ఇళ్లపై మళ్లీ విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులకు మాత్రమే ఇళ్లు ఇవ్వాలని



కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని గ్రామ కార్యదర్శికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, గ్రామ నాయకులు బాజినేని వెంకటనర్సయ్య, అంగడాల అమరయ్య, బడిత్యలాలు, వైకుంఠపు వెంకటేశ్వరరావు, తేజవాత్ వజ్రమ్మ, షేక్ మీరాబీ, ధనలక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

# మదన్‌లాల్ కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వైరా మాజీ ఎంఎల్‌ఎ బానోత్ మదన్‌లాల్ ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంన్ని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పరామర్శించారు. శుక్రవారం బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఖమ్మం పర్యటనలో భాగంగా కవిరాజ్ నగర్‌లోని మాజీ ఎంఎల్‌ఎ బానోత్ మదన్ లాల్ స్వగృహంకు వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మదన్‌లాల్ మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. మదన్‌లాల్ కుటుంబానికి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంఎల్‌ఎ సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ నాగేశ్వరరావును కలిసిన కెటిఆర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఎ పువ్వాడ నాగేశ్వరరావు ను బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కలిశారు. శుక్రవారం ఖమ్మం పర్యటనకు విచ్చేసిన బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పువ్వాడ నాగేశ్వరరావు స్వగృహంకు వెళ్లి వారిని కలిసి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొద్ది సేపు కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ



**ప్రజాపక్షం/మధిర :** మధిర మండలంలోని మధిర, మడుపల్లి, నిధానపురం, సిద్దినేనిగూడెం గ్రామాల్లో ఎరువుల దుకాణాలను మధిర ఎడిఎ విజయచంద్ర శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్స్ ఇన్వాయిస్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని, అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణదారులు పాల్గొన్నారు.

# భరత్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని భరత్ స్కూల్‌లో ఆషాడ మాసంలో జరిగే బోనాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా బోనాలను తయారు చేయటం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ విద్యాలత వెంకటరెడ్డి మాట్లాడుతూ బోనాల విష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.కోటేశ్వరరావు, డీన్ కె.రవీంద్రారెడ్డి, స్రవంతి, రాజేశ్వరి, పద్మ, ధనుష్, ప్రియాంక, త్రివేణి, వరలక్ష్మి , నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీరె సారెలు సమర్పించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని పాండురంగాపురంలో గల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీరె సారెలు సమర్పించారు. తొలుత గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం రఘునాథపాలెంలోని శ్రీ గర్భరక్షాంబిక సహిత గాయత్రి అమ్మవారికి చీరె సారె అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు తౌటం వేణు, శీలం శ్రీను, గోపి, నర్సింహారావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌ని కలిసిన కూసంపూడి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్)ని సత్తుపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి స్వాగతం పలికారు.

## ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డిన సంఘటన పెనుబల్లి మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని పార్థసారథి పురం గ్రామానికి చెందిన ఎట్టి వీరస్వామి మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి వస్తానని భార్యకు చెప్పి ఇంటి నుండి బయలు దేరి వెళ్ళాడు. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లకి, తెలిసిన వారి దగ్గరికి వెళ్లి ఉండవచ్చని వాకబు చేశారు. అయినా ఎక్కడ వీరస్వామి జాడ తెలియలేదు. ఎవరైనా స్నేహి తులు ఇళ్లకు వెళ్లి ఉండవచ్చు అని కుటుంబ సభ్యులు వేసి చూశారు. గురువారం సాయంత్రం చౌడారం, భవన్నపాలెం ఫారెస్ట్ బీట్ పరిధిలోని అడవిలోని చెట్టుకి ఉరివేసు కొని మృతి చెంది ఉండడాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు. మూడు రోజులు గడ వడంతో కుళ్ళిన మృతదేహాన్ని కనిపించకుండా పోయిన వీరస్వామిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు పొగాకు పంటను సాగు చేశాడని పొగాకు పంటలో నష్టం రావడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన భర్త విగత జీవుడై కనిపించ డంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న వీయం. బంజర ఎస్ ఐ కే. వెంకటేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలిం చారు. మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై కే. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## సింగరేణి ఉపరితల గని సందర్శన



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణ పరిధిలోని కొత్త గూడెం ఏరియా జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనిని సంస్థ డైరెక్టర్ (పా) గా నూత నంగా నియమితులైన గౌతమ్ పొట్రు (ఐ.ఏ.ఎస్) శుక్రవారం సందర్శించా రు. ఈ సందర్భంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు గౌతమ్ ను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అభి తో కలిసి జే.వి.ఆర్ ఓ.సి సెక్యూరిటీ యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ విజయేందర్ డైరెక్టర్ (పా)కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జే.వి.ఆర్, కిష్టారం గనులను సందర్శించిన ఆయన అధికారులకు పలు సూచన ఇచ్చారు. రక్షణతో కూడిన ఉత్పత్తులు సాధించాలని సత్తుపల్లి జలగం వెంగళరావు గనికి ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## పర్ణశాల ఆరోగ్య కేంద్రం పరిశీలన



**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం:** మండల పరిధిలోని పర్ణ శాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు డియం అండ్ హెచ్ఓ డా. సైదులు , డిప్యూటి డియం అండ్ హెచ్ ఓ డా. చైతన్యలు శుక్రవారం పరిశీలించారు. ఈసంద ర్భంగా వారు ఆసుపత్రి వైద్యులు డా. రేణుక రెడ్డితో మాట్లాడారు. ఆసుపత్రిలో జరగుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకు న్నారు.మందులు రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం టిబి , సీజనల్ వ్యాదులు, ఎన్ డిసి కేసులు గురించి ఆరా చీసారు. సీజనల్ వ్యాదులు సమయం కాబట్టి సిబ్బందిలో సమ న్వయంతో కలిసి పని చేసి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపియం పాయం శ్రీనివాసరావు, హెచ్ ఇఓ లింగ్యా హోమియోపతి రాజేష్ సిబ్బంది నర్సమ్మ, అమ్మాజి, నాగేశ్వరరావు కృపారాణి సుజాత, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఆషాడ బోనాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ఆశాడ బోనాలు ములకలపల్లి ముత్యాలమ్మ గుడి వద్ద శివాలయం ఛైర్మన్ నరాటి ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. భక్తులు అమ్మవారికి జాలాభి షేకం చేసి గ్రామంలో ఊరేగింపు చేసి అమ్మవారికి పూజలను చేసి శివాలయంలో నందిశ్వరికి జాలాభిషేకం చేశారు. ఈకార్య క్రమంలో కమిటీ నిర్వాహకులు బైరు తిరుమలేష్, బైరు ప్రసాద్, ముత్యాల వెంకన్న, పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవా పురం, జగన్నాధపురం గ్రామాల మధ్య కొలువై ఉన్న (శ్రీకనకదుర్గ) పెద్దమ్మతల్లికి శుక్రవారం పంచామృ తాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముం దుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్దనున్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు.అనంతరం ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, పంచ హారతులు, నవేదన, నీరాజన, మంత్ర పుష్పం తదితర ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహ ణాధికారి ఎన్. రజనీ కుమారి, పాలక మండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు చౌగాని పాపారావు, దేవాలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# మణుగూరు రైలు సర్వీసులను పునరుద్ధరించండి




**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు రైల్వే స్టేషన్ నుండి రద్దు చేసిన రైలు సర్వీసులు అన్నింటిని వెంటనే ప్రారంభించాలని, సింగ రేణి, విజయవాడ ప్యాసింజర్ ట్రైన్లను మణు గూరు వరకు పొడిగించాలని కోరుతూ సింగ రేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటి యూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రాం నరసయ్య సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కి లేఖ రాస్తూ మణుగూరు స్టేషన్ మాస్టర్ మనోజ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ్ నర్సయ్య మాట్లాడుతూ మణుగూరు నుండి నడిచే రైలు సర్వీసులను కరోనా కారణంతో రద్దు చేశారని తదు పరి దేశంలో అన్ని సర్వీసులను పునరుద్ధరించారని కానీ మణుగూరు నుండి రైలు సర్వీసులను పునరుద్ధరించలేదని అన్నారు. గోదావరిఖ నిలో జరిగిన 16వ మహాసభలో సింగరేణి కార్మికుల సౌకర్యార్థం సింగ రేణి ట్రైన్ మణుగూరు వరకు పొడిగించాలని తీర్మానం చేయడం జరి గిందని కావున రైల్వే అధికారులు సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సింగరేణి ట్రైన్, విజయవాడ ట్రైన్ మణుగూరు వరకు పొడిగిం చాలని అన్నారు. ఉదయం పూట వచ్చే మణుగూరు ఎక్స్‌ప్రెస్‌ని తిరిగి వేరొక ప్రాంతానికి వెళ్లి వచ్చేలా ప్రణాళిక రూపొందించారని కోరారు. అలాగే కాకతీయ ట్రైన్ ఉదయం నడిచిన ప్యాసింజర్ ట్రైన్, బెల్గావి ఎక్స్‌ప్రెస్ లతోపాటు పుణ్యక్షేత్రాలైన తిరుపతి, నిజామాబాద్ ( బాసర) (వయా పెద్దపల్లి)లకు నూతన రైలు సర్వీస్ లను ప్రారంభించాలని అన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో అత్యధిక ఆదా యాన్ని అందిస్తున్న రైల్వే స్టేషన్‌గా మణు గూరు ఉందని కానీ ఈ ప్రాంతాన్ని రైల్వే అధి కారులు చిన్న చూపు చూడడం విచారకరం అని అన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత ప్రజల తరపున స్పందించకపోవడం వలన వెనుకబ డిన గిరిజన ప్రాంతమైన మణుగూరుకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ ప్రభు త్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మంత్రులు ఇప్పటివరకు స్పందించకపోవడం విచారకరం అని అన్నారు. మణుగూరు పరిసర ప్రాంతంలో నివసించే గిరిజనులు, కార్మికులు, సామాన్య ప్రజలు అధికవ్యయ్య ప్రయాసలకు గురి అవుతు న్నారని కావున రైల్వే శాఖ సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, భద్రాద్రి పవర్ ప్లాంట్, ఐటీసీలలో పనిచేసే కార్మికుల సౌకర్యార్థం భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం వెంటనే రైల్వే సర్వీస్ లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సింగరేణి, బి టి పి ఎస్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్న తాధికారులు కూడా ఈ సమస్య ను రైల్వే ఉన్నతాధికారులకు వివరిం చాలని కోరారు. కావున సత్వరమే స్పందించి రైల్ సౌకర్యాలని పునరు ద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ ఆవుల నాగ రాజు, సిపిఐ పార్టీ శాఖ సెక్రెటరీ, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్, సిపిఐ, ఏఐటీయూసీ యూనియన్ మెంబర్స్ ఎండి ఇమాము ద్దీన్, తన్నీటి నారాయణ, వై.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాత యంవిటిసి కార్యాలయ మరమ్మతుల్లో నాణ్యత ఎక్కడ..!?

**పనులపై క్వాలిటి అధికారులు పర్యవేక్షణ కరువు**










**ప్రజాపక్షం/ఇల్లందు:** సింగరేణి ఇల్లెందు ఏరియా పాత యంవిటిసి కార్యాలయానికి కొత్త మెరుపులు దిద్దడం జరుగుతుంది. నూతన ఓసి కార్యాలయంగా మార్చే యత్నంలో అధికారులు ఉన్నట్లు సమాచారం. కొత్త ఓసి ప్రారంభానికి ముందే కార్యాలయానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో సుమారుగా రూ. 15 లక్షలకు పైగా వెచ్చించి ఎంవి టీసీ కార్యాలయానికి సంబంధించిన పనులు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా పది కాలాలు నాణ్యతతో ఉండాల్సిన మరమ్మత్తు పనులు నాసిరకంగా నాణ్యత లేకుండా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తు న్నాయి. సంబంధిత అధికారులు సైతం పనుల పర్యవేక్షణ పై పట్టించు కోకపోవడంతో నాసిరకపు వస్తువులతో గుత్తేదారు పనులు చక్క పెడుతు న్నాడని జోరుగా ప్రచారం ఉంది. అసలే పాత కార్యాలయం కావడం దానికే మరమ్మతులు చేపట్టి అందులో పనులు చక్కదిద్దుకోవాలని ఆలో చనలో అధికారులు ఉన్నప్పటికీ చేపడుతున్న పనులకు సంబంధించి నాణ్యత లేకుండా పనులు చేపడితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కో వాల్సిన అవసరం తప్పదని పలువురు భవిస్తున్నారు. కార్యాలయానికి కొత్త రూపురేఖలు తీసుకురావాలని భావిస్తున్న అధికారులు పాత వాటిని తొలగించి కొత్తవాటినీ ఏర్పాటు చేయాలనుకుంటున్నప్పటికీ పనుల్లో మాత్రం నాణ్యతలేని రేకులు, పైపులను వినియోగిస్తున్నారనే బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత సివిల్ అధికా రులు స్పందించి ప్రస్తుత పాత యంవిటిసి కార్యాలయంలో జరుగు తున్న మరమ్మత్తు పనులు పలు కాలాలు నాణ్యతగా ఉండేలా గుత్తేదా రుతో పనులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**సింగరేణిలో నాణ్యత అధికారుల ఎక్కడ...?**

ఇల్లందు ఏరియాలో జరుగుతున్న యంవిటిసిలో జరుగుతున్న పను లకు సంబంధించి నాణ్యత అధికారుల పర్యవేక్షణ కరువైందని ఆరోప ణలు ఉన్నాయి. యంవిటిసితో సహా ఏరియాలో జరుగుతున్న పలు అభి వృద్ధి పనులకు సంబంధించి కొత్తగూడెం నాణ్యత అధికారులు పూర్తిస్థా యిలో పర్యవేక్షించి పనులను కొన్ని ఏళ్ళు జాగ్రత్తగా వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో సింగరేణి యాజమాన్యం రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న గుత్తేదారుల కమీషన్లకు అభివృద్ధి పనులకు ఆదిలోనే ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకపోలేదని వార్తలు వినబడుతున్నాయి. ఉన్నత స్థాయి నాణ్యత అధికా రులు ఇప్పటికైనా స్పందించి అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అభివృద్ధి లేదంటూ సందిబందం గ్రామస్తుల ఆవేదన



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామ పంచా యితీలో గల సంధిబందం మా గ్రామంలో అనేక సంవత్సరాలుగా వీధి రోడ్ల సమస్యలు ఉన్నాయని, మా గ్రామంలో సీసీ రోడ్ వెయ్యాలని స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు అలాగే పినపాక ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఏ ఎన్నికల ప్రచారంలో భాగంగా మా ఊరికి వచ్చిన సందర్భంలో కూడా సమస్యలు విన్నవించామని, అయినా ఫలితం లేకపోగా ప్రజలు రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది పడు తున్నామన్నారు. అందుకని సందిబందం గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల తోటి మాట్లాడి ప్రజాప్రతినిధులు ఎంఎల్ఏ పట్టించుకోవడం లేదు కనుక మనమే తలో పైసా వేసుకుని రోడ్డును మరమ్మతు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామస్తుల సహకారంతో జెసిపి ట్రాక్టర్లతో మట్టిని తోలి సుమారు 400 మీటర్ల రోడ్డును బాగు చేసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్ర తినిధులు సందిబందం గ్రామంలో సిసి రోడ్లును ఏర్పాటు చేయాలని పత్రిక ముఖంగా కోరుతున్నారు. ఈకార్యక్రమంలో సందిబందం గ్రామ కమిటీ నాయకులు, పెద్దమనుషులు బొమ్మల గౌరయ్య, జోగసారన్నా, ఈసం సమ్మయ్య, బొమ్మల వసంతరావు, గొగ్గల భరతు, బొమ్మల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి అధికారుల తనిఖీ

**- రూ.50 వేలు స్వాధీనం**



**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం కార్పోరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు సిబి డిఎ స్పి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు చేశారు. ఉదయం 11:45 నిమిషాలకు కార్యాలయానికి చేరుకొన్న ఏసిబి అధికారులు ముందుగా కార్యాలయ అధికారులు, సిబ్బంది, పనుల కోసం వచ్చిన వారి సెల్‌ఫోన్ లు స్వాధీనం చేసుకొన్నారు. మొత్తం కార్యాలయాన్ని ధిగ్బందనం చేశారు. అనంతరం ప్రతీ సెక్షన్ గదిలో నిశితంగా రికార్డు లను పరిశీలించారు. కార్యాలయ మేనేజర్ ఎల్వి.సత్యనారాయణను ప్రత్యేకంగా విచారించారు. మధ్యాహ్నం 2.గం. వరకు సోదాలు పూర్తి కాకపోవటంతో సిబ్బందిని భోజనాలకు అనుమతిచ్చారు. అనంతరం విచారణ కొనసాగుతూనే ఉంది. కమీషనర్ కే.సుజాత అందుబాటు లోకి రాకపోవటంతో ఆలస్యం అవుతుందని సమాచారం. పూర్తి కాకపో వటంతో ఏసిబి అధికారులకు ఎవరు దొరికారో, ఎంత లంచం పుచ్చుకొ న్నారో అని ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. కాగా అధికారిక కార్యక్రమాల్లో ఉన్న కమీషనర్ కే.సుజాత ఐదున్నర గంటలకు పాల్వంచ కార్యాలయా నికి చేరుకోవడంతో ఆమెను విచారిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కార్యాలయంలో ఓ నవీన అధికారి ప్రతీ పనికి ముడుపులు తీసుకొని మాత్రమే పనులు చేస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేప ధ్యంలో అందరి చూపు ఆ అధికారిపైనే పడింది. ఎంతకూ విచారణ పూర్తి కాకపోయేవరకు పట్టణ వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయంపై పలు చర్చ సాగుతోంది.

**ఉన్నతాధికారుల ఆదేశాలతో....**


గత కొద్ది రోజులుగా కార్యాలయంలో పనులు నత్త నడకగా సాగుతు న్నాయని, అధికారులు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, ప్రజల పట్ల చులకన భావంతో చూస్తున్నారని ఏసిబి ఉన్నతాధికారులకు ఫిర్యా దులు వచ్చాయని, వారి ఆదేశాలతో కార్యాలయంలో సోదాలు నిర్వహి స్తున్నామని ఏసిబి డిఎస్పి రమేష్ తెలిపారు. రికార్డులను పరిశీలించగా కొన్ని తప్పులను గుర్తించామన్నారు. అనధికారికంగా గుర్తించిన కొంత నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. ఇంకా విచారణ పూర్తి కాలేదని స్పష్టం చేశారు. విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. చట్టబద్ధమైన పను లను చేయటానికి అధికారులు లంచం అడిగితే నేరుగా ఎలాంటి భయం లేకుండా 1061 టోల్ ఫ్రీ నెంబర్‌కు, డిఎస్పి కి చెందిన 9154388981నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని, వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఏసిబి అధికారులకు చెపితే పనులు జర గవని ఎలాంటి ఆందోళన వద్దని చట్టబద్ధ పనులను మేము దగ్గర ఉండి చేయిస్తామని హామీ ఇచ్చారు.

**సెల్ ఫోన్‌తో సమాచారం చేరవేత...**

ఏసిబి అధికారులు మున్సిపల్ కార్యాలయంలో సోదాలు నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొ న్నారు. ఈ సమయంలో కార్యాలయానికి చేరుకొన్న కొందరి వద్ద నుండి కార్యాలయ సిబ్బంది సెల్‌ఫోన్ తీసుకొని జరుగుతున్న వివరా లను ఏసిబి అధికారులకు తెలియకుండా బయటకు, తమకు చెందిన వారికి చెప్పటం గమనార్హం. ఈ విషయం సిసి ఫుటేజ్ ద్వారా తెలుసు కోవచ్చని పలువురు అంటున్నారు.

# నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

**-బిజెవైఎమ్ రౌడీ దాడులను చూస్తూ ఊరుకోం**
**-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**





**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన నిద్ర కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు హరీష్ ఫహేమ్ మాట్లాడుతూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలపై బిజెవైఎమ్ రౌడీల దాడులను ఖండించాలని అన్నారు. రాజ్యాంగ మూలాలు హరి స్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు ప్రజలు గళం విప్పి బిజెపి ప్రభు త్వంపై ప్రతి దాడులను పూణాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరా నికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతను మోసం చేస్తుందని చెప్పారు. దేశంలోని రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వం ద్వారా అంద వలసిన ఫలాలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా యువతకు మొండి చేయి చూపెడుతుందన్నారు. నూతన విద్య చట్టం 2020 ద్వారా విద్యార్థులు అనేక రకాలుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యా ర్థులు నష్టపోతున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాటలు చెప్పి గద్దెనెక్కిన తరువాత నిరుద్యో గుల ఉద్యోగాల ఊసే లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమాలోచన చేసి నిరుద్యోగ యువతకు రావలసిన ఉద్యోగ అవకాశాలను సత్వరమే అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు, వాకపల్లి సతీష్, ఖయ్యూం, ఉపేందర్, జకీర్,సాయి,చంద్ పాషా,చంద్రగిరి ప్రసాద్,సుందర్ పాల్, పారుపర్తి రాజు, రసూల్,భానోత్ శ్రీను, రణధీర్, జావీద్, రవి, వజిత్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట మల్లారంలో హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గుట్ట మల్లారం డబల్ బెడ్ రూమ్ గ్రామంలో శుక్ర వారం హెల్త్ క్యాంపు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నిశాంత్ రావు గృహ సందర్శన చేసి పలు సూచనలు చేశారు. పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమ తెరలు వినియోగించు కోవాలని, పరిశుభ్ర మైన మంచి నీటిని తీసుకోవాలని సూచిం చారు. నీటి నిల్వలలో యాంటి లార్వా టేమి ఫోస్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు రాంప్రసాద్, పార్వతి పాల్గొన్నారు.

# యూరియా కోసం నిరీక్షణ



**ప్రజాపక్షం/కారేపల్లి:** నిద్ర హారాలు మానే సద్ది మూట చేత పట్టి యూరియా కోసం రైతులు నిరీ క్షణ చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చంద్రన్న వర్గం భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం లోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యా లయంలో పార్టీ నాయకులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ముఖ్యంగా ఏజెన్సీ మండల కేంద్రాల్లో సహకార సొసైటీలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒక వైపు ప్రభుత్వం కొరత లేదని చెబుతుంటే రైతులు అందక ఇబ్బందులు పడుతున్నా రని, రైతులకు యూరియా డిఏపి అమూల్య పొటాష్ 20 20 14 14 పురుగుల మందులు గుళి కలు అందించాలని, దళారులకు అక్రమ మార్గాల్లో చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జరపల రామ్‌సింగ్, గుర్రం సత్యం, మంగీలాల్, శ్రీను, జాంగ్లీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రేగాని పరామర్శించిన కేటీఆర్



**ప్రజాపక్షం/కరకగూడెం:** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృ మూర్తి రేగా నర్సమ్మ ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవా రం వారి స్వగ్రామం కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేగా కాంతారావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్, వనమా వెంకటేశ్వరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, హరి ప్రియ, శంకర్ నాయక్ తదితర నాయకులతో కలిసి నర్సమ్మ చిత్రపటానికి కేటీఆర్ నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మంత్రి పొంగులేటికి వినతి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** వివిధ అభివృద్ధి కార్యక్ర మాల ప్రారంభోత్సవాల నిమిత్తం సారపాక విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగదా యకమైన ఈఎస్ఐ ఆసుపత్రి, సదుపాయాల కొరకు టిఎన్‌టియూసి, మిత్రపక్షాల అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ వినతి పత్రం అందించారు. బూర్గం పాడు మండలంలో రెండు ఎకరాలకు తగ్గకుండా స్థలం కేటాయిస్తే ఐటిసి సంస్థతో మాట్లాడి ఈఎస్ఐ ఆసుపత్రిని కట్టించడానికి కూడా గుర్తింపు సంఘం బాధ్యత తీసుకుం టుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ నందు డాక్టర్లు, మందులు అందు బాటు, అంబులెన్స్ అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పినపాక, భద్రాచలం ఎంఎల్ ఏలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు ఆసుపత్రి స్థలం కేటాయింపు విషయాన్ని వెంటనే చూడవలసిందిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఈకార్యక్రమంలో టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుగ్గింపుడి శేశిరెడ్డి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మునగ పంట సందర్శన



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధి లోని రెడ్డిపాలెం, నాగినేనిప్రోలు గ్రామంలో మునగ పంటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తల బృందం పంట విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టి భరత్, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి శివలు శుక్ర వారం సందర్శించారు. ఈసందర్భంగా మున గలో ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను తెలిపారు. మునగ రైతులకు పలు సలహాలు, సూచనలను అందించారు. ముఖ్యంగా పూత సమయంలో తోటను ఒక నెల రోజుల పాటు నీటి ఎద్దడికి గురి చేసినట్లయితే గనుక మొక్కలలోని హార్మోన్ల క్రమశీలకంగా మారి పూత మంచిగా ఎక్కువగా రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు. అలాగే పూత సమ యంలో 13045, ఫార్ములా 6ను కలిపి 5 గ్రాములు లీటర్ నీటికి నెలకు రెండు సార్లు పిచి కారి చేసినట్లయితే, పూత రాలకుండా ఉండటంతో పాటు కాయ నాణ్యతకు కూడా పెర గడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీవో ఎస్ విజయలక్ష్మి , ఈసీ పి వెంకటేశ్వ రరావు, టీఏ ఓ కృష్ణయ్య, ఎఫ్ఏ బి శంకర్, రైతులు యారం వెంకటరామిరెడ్డి, చక్కా నర సయ్య, బి ప్రసన్నరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధి లోని గాంధీనగర్ గ్రామంలో గల శ్రీ సత్య సాయి మోడల్ స్కూల్ నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 100 స్కూల్ బ్యాగ్స్‌ను విద్యార్థు లకు ప్రోత్సహిస్తూ అందించారు. ఈకార్యక్ర మంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాంబాబు, సెక్రెటరీ చాంద్ బాషా, చెంగల్‌రావు, సాయి రామ్, ప్రవీణ్, ఐటిసి కాంట్రాక్టర్లు మహేష్‌రెడ్డి, ఏసోబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రం సందర్శన



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** సొసైటీ జూలూ రుపాడు ఎరువుల విక్రయ కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు సందర్శించారు. ఈసందర్భంగా రైతులకు నానో యూరియా నానో డిఏపి వాడటం వల్ల కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. యూరియా కొరత లేదని రైతులందరూ యూరియా వినియోగం తగ్గించి నానో యూరియా నానో డిఏపి వాడి పంటలు దిగుబడి పెంచుకోవాల్సిందిగా సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవ సాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్, ఏఈవో గౌస్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మంత్రి వర్సెస్ మాజీ మంత్రి

**-పొంగులేటి కాదు బాంబులేటి అన్న కెటిఆర్**
**-ప్రజా ధనం లూటీ చేసిన కేసిఆర్ కుటుంబం : పొంగులేటి**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** మంత్రి, మాజీ మంత్రి మధ్య పరస్పర విమర్శలు రాజకీయ వేడిని రగిలించాయి. మాజీ మంత్రి కెటిఆర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఖమ్మంలో మదన్‌లాల్ కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు తల్లి మరణించడంతో పరామర్శకు వచ్చిన కెటిఆర్ స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కెటిఆర్ మాటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు పర్యటనలో పొంగులేటి కౌంటర్లు వేయడంతో పాటు వారిద్దరి మధ్య పదునైనా విమర్శలు సాగాయి. మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఆయన పొంగులేటి కాదని బాంబులేటి అని గత దీపావళికే పేలతాయన్న బాంబులు మళ్లీ దీపావళి వస్తున్న పేల్చలేదన్నారు. మేము ఉచ్చులో పడ్డామని ఆ మంత్రి విమర్శించారని ఉచ్చు.... లాంటిది ఏది లేదంటూ కెటిఆర్ తెలిపారు. ఆయన ఇంటిపై ఐటి సోదాలు జరిగి సంవత్సరం కావస్తున్నా అసలు ఏమి జరిగిందో వెల్లడించడం లేదని ఇయన బిజెపితో మిలాఖత్ అయ్యారని కెటిఆర్ ఆరోపించారు. కోడంగల్ వద్ద నాలుగువేల కోట్ల రూపాయల కాంట్రాక్ట్ పొందాడని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అత్యధికంగా పొంగులేటి లబ్ది పొందుతున్నాడని కెటిఆర్ ఆరోపించారు. పొంగులేటి ఇంట్లో డబ్బులు దొరికాయని, డబ్బులు లెక్కించడానికి మిషన్లు పోతున్నాయని మీడియా స్క్రోలింగ్ ఇచ్చిందని ఎంత డబ్బు దొరికిందో చెప్పక పోవడానికి గల కారణం బిజెపితో మిలాఖతేనని కెటిఆర్ స్పష్టం చేశారు. కెటిఆర్ విమర్శలను పొంగులేటి అదే రీతిలో తిప్పికొట్టారు. కెటిఆర్ విమర్శలను అదే పదునైనా భాషతో తిప్పికొట్టారు. కేసిఆర్ కుటుంబం ఈ రాష్ట్రాన్ని దోచుకుందని దోచుకున్న డబ్బుతో విదేశాల్లో బతకడం తప్ప తెలంగాణలో మరోసారి అవకాశం లేదన్నారు. గతంలో ఖమ్మంజిల్లా నుంచి ఒక అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని సవాల్ విసిరి ఒక్కరిని కూడా గెలవనివ్వలేదని ఇప్పుడు కూడా స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలవరని పొంగులేటి తెలిపారు. విదేశాల్లో బతకాల్సిందే తప్ప ఇక్కడ తిరిగి రాజకీయ అవకాశం లేదన్నారు. నెలకొకసారి ఖమ్మంజిల్లా పర్యటనకు వచ్చి సొల్లు చెబుతున్నారని గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ప్రజలు ఆ విషయాన్ని మరిచిపోలేదన్నారు. రాజకీయ పార్టీల మధ్య విధాన పరమైన విమర్శలు ఉండాల్సిన పరిస్థితిలో వీరిరువురి మధ్య వ్యక్తిగత ఆరోపణలు పతాక స్థాయికి చేరాయి. మున్ముందు ఎటువంటి విమర్శలను చూడాల్సి ఉంటుందో వేచి చూడాల్సిందే.

# పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత

**-అటవీ పార్కులో అభివృద్ధి పనులకు**
**మంత్రి తుమ్మల శంకుస్థాపన**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం వెలుగుమట్ల అర్బన్ అటవీ పార్కులో హరితనిధి, మున్సిపల్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులు వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలాలు, థీమ్ టిక్ గార్డెన్‌లు, విశ్రాంతి మండపాలు, చైన్‌లింక్ ఫెన్సింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్, బ్యాటరీ ద్వారా నడిచే చెత్త తొలగింపు వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేలా ఖమ్మం నగరంలో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణ, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఖమ్మంను మోడల్ నగరంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఒక మొక్క తల్లి పేరు మీద సప్త వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మేయర్ పునుకొల్లు నీరజ, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, డిఎఫ్‌వో సిద్దార్థ్ విక్రం సింగ్, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఎఫ్‌డివోలు, కార్పోరేటర్లు, అధికారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల**
**ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్**





**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలులో రిస్క్ కేసులు ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్‌లను పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న, సోహాయిల్‌తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలు తనిఖీ చేశారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఏం ఏం బాధ్యతలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిట్‌లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయకపోవడంతో వెంటనే చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిదపనే టూర్ ప్రోగ్రామ్స్‌లో నమోదు చేసి వెళ్లాలని అన్నారు. ఏఎన్ని రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటులో ఉన్నందున సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసులు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశాలు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చేయాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు. శుక్రవారం డ్రైడేను పాటించాలన్నారు. ఎన్సి ఓపి ఎంత మంది వస్తున్నది, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి అడిగి తెలుసుకున్నారు. అసవరమైన మందుల జాబితా తయారు చేసి, మందులు స్టాక్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. అనంతరం పశువైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్సకు వచ్చిన మేకలను పరిశీలించారు. సోమాట్రైటిస్‌తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి తెలిపి, మందుల సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందుకు పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో ఆయన మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ శిరీష, పశు వైద్య అధికారి డాక్టర్ జి నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్‌లు తప్పనిసరిగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధిలోని కోల్డ్ స్టోరేజ్ యజమానులు ట్రేడ్ లైసెన్స్‌లు తప్పసరిగా తీసుకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు తెలిపారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కోల్డ్ స్టోరేజ్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించగా ప్రతి ట్రేడర్ ట్రేడింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. మిర్చి కొను గోలు చేసిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని, ఒకసారి ధర నిర్ణయించిన తర్వాత ఎటువంటి పెండింగ్‌లు పెట్టకూడదని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకునేందుకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని కొంత సమయం అవసరమని ట్రేడర్స్ అడుగగా ఈ విషయాన్ని డిప్యూ టీ సిఎం భట్టివిక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వివరణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి కె.చంద్రశేఖర్‌రావు, ఇల్లందు గ్రేట్ 3 సెక్రటరీ నరేష్, కొత్తగూడెం మార్కెట్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు, ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గోదారమ్మకు జల పూజ చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలం వీఎం. బంజర్ ఎన్ఎస్పి కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలకు శుక్రవారం రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి ఎమ్మెల్యే రాగమయి గోదారమ్మకు జల పూజ చేశారు. అపర భగీరథుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి రైతులతో కలిసి పుష్పాభిషేకం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ వర్షాలు కురవక నారుమళ్ళు, పంట పొలాలు ఎండిపోతున్న తరుణంలో సరైన సమయంలో గోదావరి జలాలను విడుదల చేయడం పట్ల రైతులతో కలిసి ఆనందం పంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, మంత్రి పొంగులేటికి, నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య అయిన మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలోని హైస్కూల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదక నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య మాదక ద్రవ్యాల వాడకం పెరిగి యువత చెడు వ్యసనాలకు బానిసవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి, మద్యం సిగరెట్, పేకాట, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగులులాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన జోనల్ స్థాయి క్రీడలో ఉత్తమ క్రీడా స్ఫూర్తిని చాటిన విద్యార్థులను ఎస్సై చేతుల మీదుగా సన్మానించారు. అనంతరం హైస్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్కే సిలార్‌సాహెబ్, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వసుందర్, హెచ్‌ఎం కృష్ణమోహన్, పి.దేవేందర్, ఎ.శ్రీహరి, లక్ష్మణాచారి, షర్మిల, జ్యోతి, స్వాతి, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటా..

**-బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబుతో కేటీఆర్ ధీమా వ్యక్తం**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** రాబోయే రోజుల్లో వైరా నియోజకవర్గ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబుతో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం అనంతరం కేటీఆర్‌తో గిరిబాబు మాట్లాడారు. వైరా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు ఇప్పటి నుండే కష్టపడి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని గిరిబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కేటీఆర్ గిరిబాబుని కోరారు.

## ఆడబిడ్డలను ఆర్థికంగా
# అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- ఇందిరమ్మ రేలామహిళా శక్తి సంబురాల్లో మంత్రి పొంగులేటి
- బతుకమ్మలతో మంత్రికి ఘన స్వాగతం
- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ






**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ కోటి మంది మ హిళలను కోటీశ్వరులను చే యడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, ధ్యేయమని రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవన్లో నిర్వహించిన ఇందిరమ్మ రేలా మహిళశక్తి సంబురాలు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి మహిళలు బతకమ్మలతో ఘనం స్వాగతం పలికారు. స్థానిక శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్,ఏఎస్పి విక్రాంత్‌కుమార్ సింగ్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి తెలంగాణ గీతాలాపనతో కార్యక్రమానికి ప్రారంభించారు. ముం దుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల సాధికారిత కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వడ్డీలేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచితబస్సు ప్రయాణం, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడి బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పేది కాదని, చేతల్లో చేసి తూపించేందన్నారు. గత పాలనకు పవలా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మహిళలు కుదేళ్లయ్యేలా చేశారని, కానీ మీ ప్రభుత్వం 18 నెలల్లోనే రూ.865 కోట్లను మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి చెప్పారు.అదే విధంగా మహిళా సభ్యులు బీమా పథకాన్ని పునరద్ధురించి సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాదమరణానికి రూ.10 లక్షలు బీమా కల్పించామన్నారు. గత పాలనలో 18 నుండి 60 ఏళ్ల వయస్సు ఉన్న మహిళలకే స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడు 15 ఏళ్ల నుండి 65 ఏళ్ల వయస్సు గల మహిళలకు సభ్యత్వ అవకాశాన్ని కల్పించడం ద్వారా లక్షలాది మంది లబ్ధిపొందుతున్నారన్నారు. పేదలకు ఇళ్లను నిర్మించేందుకు జిల్లాలో అశ్వారావుపేట నియోజకవర్గానికి తొలదిశలో 4500 ఇళ్లు మంజూరు చేశామని, భద్రాచలం నియోజకవర్గంలో అదనంగా 1500 ఇళ్లు మంజూరీకి ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సులు కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపట్టామని, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత పాలనలో పదేళ్ల పాటు పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఆరోగ్యానికి హానికరమైన లావు బియ్యం ఇచ్చారని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రేషన్ కార్డులతోపాటు పోషక విలువలు ఉన్న సన్నబియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, 60వేల ఉద్యోగాలు ఇచ్చామని, త్వరలో 40వేల నియామకాలు చేపడతామన్నారు. ఇందిరమ్మ ఇళ్లపథకంలో భాగంగా ఈ నియోజకర్గంలో రూ.24కోట్ల 57లక్షల 65వేల 487 రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ప్రతీ సోమవారం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమలవుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 390 మహిళా సంఘాలకు సుమారు 40వేల మందికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఆహారపదార్థాలు తయారు చేయడంలో భద్రాచలానికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కలెక్టర్ జితేష్ విపాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గంలోని 268 స్వయం సహాయక సంఘాలకు రూ.17.64కోట్లు, బ్యాంకు లికేంజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు రూ.17.64 కోట్లు,లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు రూ.22 లక్షల 49 వేల230 లను లబ్దిదారులకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. అనంతరం మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాన్స్‌ను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా రామాలయ మాఢవీధుల నిర్మాణం కోసం జరుగుతున్న తొలగింపు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విఓను పూర్తి వివరాలు అడిగి తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో జేడ్పి సిఇఓ నాగలక్ష్మి, డిఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తహాశిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సమైఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌లో

**- ఆరుగురు మావోయిస్టులు హతం**

**- కొనసాగుతున్న కాల్పులు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరోసారి ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం నారాయణ్‌పూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు నడుమ చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఆ రాష్ట్ర పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య మధ్యహ్నం నుండి పలుమార్లు కాల్పులు జరిగాయని, చీకటి పడే సమయం వరకు ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నప్రాంతం నుండి ఆరు మృతదేహాలు స్వాదీనం చేసుకున్నారు. ఏకే 47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు, నిత్యవసర సరుకులు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా ఆపరేష్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** భద్రాచలం పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మార్గమధ్యంలో తన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల గోపాల్‌రెడ్డి నివాసం దగ్గర ఆగి, స్థానిక అభిమానులు, కార్యకర్తలతో ముచ్చటించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పడమటి నరసాపురంలో ఆగిన మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నరసాపురం గ్రామంలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను ఓపికగా విన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటన మంత్రికి ప్రజలకు మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని మరోసారి చాటి చెప్పింది. ఈకార్యక్రమంలో అభిమానులు కోదుమూరి మల్లికార్జున్, దామెర్ల శ్రీకాంత్, గుగులోతు లచ్చు, లేళ్ల అప్పిరెడ్డి, బాదావత్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లా మంత్రుల పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యల ను ఉపసంహరించు కోవాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలపై కేటీఆర్ అనుచి వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కేటీఆర్ అహంకారంతో మాట్లాడటం సరికాదని అన్నారు. జిల్లా తో పాటు, రాష్ట్రం ను అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు కీలకంగా మారిన మంత్రుల పై నోరుపారేసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే సహించేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పి ఇందిరమ్మ రాజ్యం ను తెచ్చుకున్నారని అన్నారు. అయినా మీకు ఇంకా అహంకారం తగ్గకపోవటం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో మంత్రులు చేస్తున్న అభివృద్ధి చూసి...మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో బీఆర్ఎస్ దుకాణం బంద్ చేయటం ఖాయమని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, మారగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా మాదాసు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ గా నేలకొండపల్లి మండలంలోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన మాదాసు శ్రీనివాసరావు ను నియమించారు. శుక్రవారం రాయగూడెం గ్రామానికి చెందిన తీగ రాములును రాష్ట్ర కార్యనిర్వహాక సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి నియామకపు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడారు. ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం 250 గజాల స్థలం తో పాటు ఇంటిని మంజూరు చేయాలని కోరారు. ఆరోగ్యకార్డులను అందించాలని కోరారు. రైలు, బస్సు పాసులను ఉచితంగా అందించాలని, డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యమకారుడు కు పెన్షన్ ను ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల పై పెండింగ్ లో ఉన్న కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు రానున్న స్థానిక సంస్థలలో పోటీ చేయనున్నట్లు తెలిపారు. అన్ని పార్టీలు, మేదావులు మదతు ఇవ్వాలని కోరారు. త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేసి జేఏసీ ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగ రాములు, యం.వెంకటేశ్వరావు, కె.వెంకటనారాయణ, కె.వెంకటరెడ్డి, కాకామాను మల్లిఖార్జున్, జె.కృష్ణ. జీ.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/పినపాకః** దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలిపారు. శుక్రవారం పినపాక మండల కేంద్రం, తెలగ బయ్యారం, పాతరెడ్డి పాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి వాటి ద్వారా వచ్చే ఇబ్బందులలో ప్రజలకు తెలిపారు. దోమల లార్వాను గుర్తించి నిర్మూలించాలని స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకు ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్



**ప్రజాపక్షం/కొతగూడెం టౌన్ :** శుక్రవారం కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు జికేఓసీ ఆర్.సి.హెచ్.పి నందు విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన మరణించిన ఉద్యోగుల వారసులు 4 నాలుగు మందికి జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్ వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, డి.జి.యం. పర్సనల్ గామలపాటి వెంకట మోహన్ రావు, జెవిఆర్ ఓసి మేనేజర్ రాజేశ్వర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు మజ్జి మురళి, కె.దేవదాస్, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.